అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర -అనకాపల్లి: కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి వాటిలో ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలని సిపిఐ ఆధ్వర్యంలో జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని 6, 7 ,8 సచివాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. అర్హులైన పేదవారికి రాజకీయాలతో సంబంధం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేసి కూటమి ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని సిపిఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి వై.ఎన్ .భద్రం డిమాండ్ చేశారు. సచివాలయ అడ్మిన్ లు గంగాధర్ తదితరులకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ నాయకులు కోరుబిల్లి శంకర్రావు, శ్రీరామదాసు అబ్బులు, కరణం మాణిక్యాలరావు, మొల్లేటి గోపాల రమణ,రావాడ వెంకటరమణ, మత్తుర్తి సూరిబాబు, గండేపల్లి, చిరంజీవి, పాలమరిశెట్టి శేషు, కె.వి .రమణ కే .మహాలక్ష్మి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలం, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇస్తానన్న హామీలు తప్పకుండా అమలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుల ఒమ్మి సూరిబాబు, అన్నపూర్ణ,సింహాద్రి, శివ, లక్ష్మీ, అప్పలకొండ పాల్గొన్నారు.

నిర్మాణ సబ్సిడీ రూ.5లక్షలకు పెంచాలి

విశాలాంధ్ర -వరవాడ; కూటమి ప్రభుత్వం హామీ మేరకు పేదల కు రెండు సెంట్లు ఇంటి స్థలం కేటాయించి నిర్మాణ సబ్సిడీ రూ.5లక్షలకు పెంచాలని సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు బూసి పరమేశ్వరి డిమాండు చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో దేశపాత్రుని పాలెం సచివాలయం వద్ద అర్జీదారులతో ఆందోళన నిర్వహించి సచి వాలయం కార్యదర్శి త్రినాధ్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సంధర్భంగా పరమేశ్వరి మాట్లాడుతూ సబ్సిడీ, రుణం సరిపోక స్కీం వచ్చినా చాలా మంది ఇళ్లు కట్టుకోలేక పోయారని పేర్కొన్నారు. ఇంకా అర్హులైన పేదవారికి చాలా వరకూ ఇళ్ల స్థలాలు దక్కలేదు లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పేదలకు 2 సెంట్లు ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. కె.లక్ష్మీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జె.మాజీ, ఎన్.అనురాధ, కె.తులసి, ఎన్.సరోజిని, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర-కశింకోట: మండలంలో జమ్మాదులపాలెం గ్రామం లో పేదలకు ఇల్లు స్థలాల కేటాయించాలని సిపిఐ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో అర్జీలను సచివాలయం కార్యదర్శికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె ఎస్ సన్యాసిరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ పేదలకు మూడు సెంట్లు స్థలం కేటాయించి, నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతంలో అనేకమంది నివాసానికి అను కూలమైన ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక, సిమెంట్, ఐరన్ ధరలు విపరీతంగా పెరగడం వల్ల లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవడం అంటే చాలా ఆర్థిక భారమన్నారు. ఎన్నికల ముందు అధికారం లోనికి రాగానే

ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి : సిపిఐ

విశాలాంధ్ర-కే కోటపాడు: నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు , పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తామని ఎన్ని కల ముందు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి గొర్లె దేవుడుబాబు అన్నారు. సోమవారం మండలంలోని దాలివలసలో నిరుపేదల నుంచి నివేశ స్థలాల కోసం అర్జీలు స్వీకరించి గ్రామ సచివాలయ కార్యదర్శి కి అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి రెడ్డి అప్పలనాయుడు , దమ్ము ముత్యాల నాయుడు , ఇల్లాకు రాము తదితరులు పాల్గొన్నారు

పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర -పాయక రావుపేట: పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాల్లో 2సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణం కోసం రూ. 5లక్షల చొప్పున మంజూరు చేయాలని సిపిఐ, ఏపీ వ్య.కా.స (బికేఎంయు) సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని కుమారపురం సచివాలయాల వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత అర్జీల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్య.కా.స అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెలుగుల అర్జునరావు, సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు బందుల సుబ్బలక్ష్మి, ఏపీ వ్య.కా.స రాష్ట్ర సమితి సభ్యురాలు ఎరిపిల్లి రమణమ్మ, చొక్కా వీరబ్బాయి, చినబాబు, అప్పారావు రెడ్డి, వరలక్ష్మి, వెంకట లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

గృహ నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-గొలుగొండ : అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు స్థలాలు, గృహ నిర్మాణానికి ఐదు లక్షల చొప్పు న ప్రభుత్వం మంజూరు చేయాలని గ్రామ సచివాలయంలో సీపీఐ, ఏపీ వ్య.కా.స ఆధ్వర్యంలో వినతి పత్రాలు సోమవారం అందిం చారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామినేని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టాలు ప్రస్తుతం నిరుపయోగంగా దర్శనమి స్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇస్తానని హామీ ఇచ్చారని అదేవిధంగా ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగిం దన్నారు ఇంటి స్థలం కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే అయినప్పటికీ సిమెంటు ఇసుక ఇటుక ఇనుము కంకర తదితర సామాగ్రి తరువులు పెరిగిన రీత్యా ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపా యలు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలన్నారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్లు గురుబాబు మండల కార్యదర్శి మేక భాస్కరరావు శాఖ కార్యదర్శి సాదిరెడ్డి బాబ్జి అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

పేదవారికి 3 సెంట్ల స్థలం ఇవ్వాలి

అనకాపల్లి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి

విశాలాంధ్ర -బుచ్చయ్యపేట: సిపిఐ ఆధ్వర్యంలో పేదవారికి మూడు సెంట్లు స్థలం ఇవ్వా లని సోమవారం అనకాపల్లి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామం సచివాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మూడు సెంట్ ల్లు ఇల్లుస్థలం మంజూరు చేయాలని అదేవిధంగా ఇల్లు నిర్మాణ నిమిత్తం రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు బుచ్చియ్య పేట మండల కార్యదర్శి రావడ వరహాలు లబ్ధిదారులు వర్రీ సూరిబాబు. రావడ రాము చింతల కొండబాబు, పేద ప్రజలు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో ఉద్రిక్తత

పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించిన ప్రజలు

విశాలాంధ్ర-నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీ కొత్త వీధిలో ఆదివారం అర్ధరాత్రి సర్వసిద్ధి నాగేశ్వరరావు అనే వ్యక్తి హత్యకు గురికాబడ్డాడు. జరిగిన హత్య ఘటనతో సోమవారం ఉదయం నర్సీపట్నంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద మృతుని బంధువులు, స్థానిక ప్రజలు బైఠాయించారు. ఏరియా ఆసుపత్రి ముందు కూడా బైఠాయించి నినాదాలు చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. టౌన్ సిఐ గోవిందరావు, రూరల్ సీఐ రేవతమ్మ, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు మృతుని బంధువులతో చర్చలు జరిపారు. చాలాసేపు నచ్చ చెప్పడానికి ప్రయత్నించారు. హంతకులను అరెస్ట్ చేస్తామని పోలీసులు స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

పూర్వపు విద్యార్థులు ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-కశింకోట: మండలం లోని నర్సింగబిల్లి గ్రామంలో కార్తీక మాసం పుష్కరించుకునీ 1997-98 పదవ తరగతి పూర్వపు విద్యార్థులు అందరూ కలవడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులు గా అప్పటి హెడ్ మాస్టర్ గోపాలకృష్ణ ,సైన్స్ మాస్టర్ శ్రీనివాసరావు ,లెక్కల మాస్టారు కాశి ,విచ్చేసారు .వారిని పూర్వ విద్యార్థులందరూ సాలువలతో సత్కరించి పూలమాలవేసి పాదాభివందనాలు చేసి మాస్టర్ల ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో, జడ్.పి.పి హెచ్ హైస్కూల్లో చదివిన విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

పేదలకు 3 సెంట్ల స్థలం, రూ.5 లక్షల రుణం తక్షణమే మంజూరు చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర -చోడవరం : సార్వత్రిక ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఐదు లక్షల రుణం ఇస్తానన్న హామీలను అమల్లోకి తేవాలని సీపీఐ జిల్లా సమితి అధ్యక్షుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం చోడవరం పంచాయతీ కార్యాలయంలో ఇంటి స్థలాల కోసం సుమారు వందమందికి పైగా పేదల ఇంటి దరఖాస్తులను సిపిఐ నాయకుడు రెడ్డిపల్లి ఆధ్వర్యంలో ఈవో నారాయణరావుకు అందజేశారు. అనంతరం రెడ్డిపల్లి మాట్లాడుతూ ఎన్నికల్లో పేదలకు బడుగు బలహీన వర్గాలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఇళ్ల స్థలాల కోసం పేదలచే దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేశారు. హామీల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించి పేదలను ఆదుకోవాలని కోరారు.

ఇంటి పన్నులు వసూళ్లపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర -పాయకరావుపేట: ఇంటి పన్నులు వసూళ్లపై పంచాయితీ కార్యదర్శులు దృష్టి సారించాలని ఎంపీడీవో జయప్రకాశరావు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో జయప్రకాశరావు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలన్నారు. లైబ్రరీ, స్పోర్ట్స్ సెస్సులు జమ చేయాలని తెలిపారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో వర్మి తయారుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డి సిహెచ్. చంద్రశేఖర రావు, ఏవో సిహెచ్.ఆర్.కే.వర్మ, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు నాగూర్ కి ఘన సన్మానం

విశాలాంధ్ర -పాయకరావుపేట: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన మండలంలోని గుంటపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన లెక్కల ఉపాధ్యాయులు షేక్ నాగూర్ ను బాలవికాస ఫౌండేషన్, గాంధీ సెంటర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ జీఎస్ఎన్ రాజు, నాగార్జున యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సిలర్ వి. బాల మోహన్ దాస్, విశాఖపట్నం జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, ఫౌండేషన్ కార్యదర్శి నరవ ప్రకాష్ రావు, గాంధీ సెంటర్ కార్యదర్శి బి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కార వేదికకు ఆధార్ తప్పనిసరి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదుదారులు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు. సోమవారం పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన 40 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ఎస్పీ అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

యువకుడి దారుణ హత్య

నర్సీపట్నంలో సంచలనం -హత్యకు నిరసనగా ప్రజలు ర్యాలీ

రౌడీషీటర్ బండారు సంతోష్, టిడిపి నాయకుడు కొండబాబులపై కేసు

విశాలాంధ్ర-నర్సీపట్నం : నర్సీపట్నం కొత్తవీధి లో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. స్థానికంగా నివాసం ఉంటున్న సర్వసిద్ధి నాగేశ్వరరావు (నాగు) అనే యువకుడు హత్య చేయబడ్డాడు. ఈ సంఘటన పట్నంలో తీవ్ర సంచలనం కలిగించింది. రౌడీ షీటర్ బండారు సంతోష్, కొత్తవిధి తెలుగుదేశం పార్టీకి చెందిన యువ నాయకుడు కొండబాబు, ఈ హత్యకు పాల్పడ్డారని, వీరిపై కేసు నమోదు చేశామని, నర్సీపట్నం డిఎస్పీ మోహన్ వెల్లడించారు. సంఘటనా స్థలంలోనే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాగిన మైకంలో గొడవపడ్డారని తెలిపారు. హత్యకు గురైన నాగేశ్వరరావు మరో ఇద్దరు స్నేహితులను తన ఇంటికి భోజనానికి పిలిచాడని చెప్పారు.వీరు గురందరపాలెం రోడ్డు లో మద్యం సేవించి నర్సీపట్నం కొత్తవీధి లో ఉన్న నాగేశ్వరావు ఇంటికి వచ్చారన్నారు. నాగేశ్వరావు ఇంటికి వెళ్లే మార్గంలో సంతోష్, కొండబాబు కూడా మద్యం సేవిస్తూ ఉన్నారని తెలిపారు. ఆ సమయంలో అక్కడ వీరి మధ్య గొడవ జరిగిందన్నారు. వెంట వచ్చిన స్నేహితులు నచ్చజెప్పి, నాగేశ్వరావుని తీసుకొని ఇంటికి వెళ్లిపోయారు. తిరిగి వస్తున్న సమయంలో నాగేశ్వరావు స్నేహితులను బండి ఆపి, మళ్లీ ఎందుకు వస్తున్నారని రౌడీ షీటర్ బండారు సంతోష్ మెడపై సిగరెట్ తో కాల్చాడు .అక్కడి నుంచి నాగేశ్వరావు ఇంటికి వెళ్లి సంతోష్, కొండబాబులు, తమను బండి ఆపి సిగరెట్ తో కాల్చారని చెప్పారు. ఆవేశంతో నాగేశ్వరావు వారి వద్దకు వచ్చి గొడవపడ్డాడు. ఈ గొడవలో నాగేశ్వరావు హత్యకు గురయ్యాడని డీఎస్పీ మోహన్ వివరించారు. నాలుగు పోలీసు బృందాలను ఏర్పాటు చేసి హంతకుల కోసం గాలిస్తున్నామన్నారు.వీరిని అరెస్ట్ చేస్తామని చెప్పారు. ప్రజలు అపోహ పడవద్దని పోలీసులకు సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నామని చెప్పారు. అనుమానితులు, రౌడీ షీటర్ల పై నిఘా పెంచుతామని అన్నారు. రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.హతుడు నాగేశ్వరావుకు భార్య , ఇద్దరు పిల్లలు ఉన్నారు. హత్య సంఘటన జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే, నర్సీపట్నం డిఎస్పీ మోహన్ రావు, సీఐ గోవిందరావు సంఘటన స్థలానికి వెళ్లారు. సోమవారం ఉదయం నర్సీపట్నం టౌన్ సిఐ గోవిందరావు క్లూస్ టీం తీసుకొని మరోసారి హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. నాగు నర్సీపట్నంలో ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ గా పని చేసుకుంటున్నాడు. నాగేశ్వరావు హత్యకు నిరసన గా వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, స్థానిక ప్రజలు నర్సీపట్నంలో ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ మీదుగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఇంటికి వెళ్లేందుకు వీరు ప్రయత్నించారు. అయితే నర్సీపట్నం టౌన్ సీఐ గోవిందరావు, రూరల్ సీఐ రేవతమ్మ, రూరల్ ఎస్ఐ రాజారావు,టౌన్ ఏస్ఐ రమేష్ వీరిని అడ్డుకున్నారు.మీకు న్యాయం చేస్తామని, హంతకులను పట్టుకుంటామని, స్పీకర్ ఇంటికి వెళ్లాల్సిన అవసరం లేదని, వారికి నచ్చజె చెప్పారు. కొద్దిసేపు ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది.తర్వాత పోలీసులు నిరసన ర్యాలీ చేస్తున్న వారిని వెనక్కి పంపించేశారు.

హమాలీల రేట్లు పెంచకపోతే పనులు బంద్

విశాలాంధ్ర-అనకాపల్లి: సివిల్ సప్లై హమాలీలకు కూలి రేట్లు పెంచుతూ తక్షణం జీవో విడుదల చేయాలని, ఈఎస్ఎస్ సౌకర్యం కల్పించాలని, హమాలీ లను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, పిఎఫ్ ద్వారా చనిపోయిన అమాలి కుటుంబాలకు పెన్షన్ సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాకు జిల్లా నలుమూలల నుండి వందలాదిమంది హాజరయ్యారు. సందర్భంగా సివిల్ సప్లై హమాలిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదకార్యదర్శి. కె త్రినాథ్ అధ్యక్షత వహించగా సివిల్ సప్లై హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం మన్మధరావు, అనకాపల్లి జిల్లా ఏఐటీయుసి ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు ప్రసంగిస్తూ హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొత్త కూలి రేట్లు నిర్ణయించి జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పనులు బంద్ చేయడానికి కూడా హమాలీలు వెనకాడరని అన్నారు. హమాలీలందరికి ఈఎస్ఐ సౌకర్యాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీలకు పిఎఫ్ సౌకర్యం ఉన్నప్పటికీ వాటి బెనిఫిట్ లు పనిచేస్తున్న వారికి అందడం లేదని చనిపోయిన కుటుంబ సభ్యులకి పెన్షన్ సౌకర్యం నేటికీ అమలు కాకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. రిటైర్మెంట్ అయిపోయిన వారికి కూడా పీఎఫ్ డబ్బులు రాక గురువుతున్నారని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూట్ మ్యాప్ సిస్టం వలన జిల్లాలో పరవాడ, రోలుగుంట యలమంచిలి అలాగే కొన్ని ఎం ఎల్ ఎస్ పాయింట్ హమాలీ లు పనులు కోల్పోయారని, దీనివల్ల వచ్చిన కూలి డబ్బులు బాగా తగ్గిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. వెంటనే పాత పద్ధతి ప్రకారం నిర్వహించాలని డిమాండ్ చేశారు. సొంత గోడౌన్ లో లేని చోట కొత్తవి వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్య లను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీసిసి హమాలీ సీనియర్ ప్రధాన కార్యదర్శి వి. పందు బాబు పాల్గొని ప్రసంగిస్తూ సివిల్ సప్లై రేట్లు పెరిగిన వెంటనే జీసిసి హమాలీలు కూడా రేట్లు పెంచాలని లేకపోతే కొండ కోనల్లో పనిచేస్తున్న హమాలీలందరూ ఆందోళన పోరాటాలు నిర్వహించడం జరుగుతాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాబురావు, సత్యం, వరహాల బాబు, అప్పారావు, తాత రావు, వెంకటరమణ, బాబ్జి, రామరాజు, పాల్గొన్నారు . ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సివిల్ సప్లై జిల్లా కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ కి అందజేశారు.

గ్రంథాలయంలో నృత్య కళా పోటీలు

విశాలాంధ్ర-మాకవరపాలెం: 57వ జాతీ య గ్రంథాలయ వారోత్సవాలు సందర్భం గా సోమవారం మాకవర పాలెం శాఖా గ్రంథాలయంలో గ్రంథాల యాధికారిని చంద్రకళ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు జూనియర్ & సీనియర్స్ డాన్స్ పోటీలు నిర్వహించడమైంది. ఈ పోటీకి ముఖ్య అతిథిగా గౌతిమి లలితా క్షేత్రం అధ్యక్షులు రంగారాజు మరియు కార్యదర్శి శేషగిరి రావు ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు మంచి విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది విద్యార్థులు డ్రాయింగ్ మాస్టర్ పాఠకులు తదితరులు పాల్గొనడం జరిగింది. పిల్లలకు చాక్లెట్స్ బిస్కెట్స్ పంచి పెట్టడం జరిగింది

ఆధార్ క్యాంప్ ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర-నక్కపల్లి : ఈనెల 19 నుండి 22 వరకు 26 నుండి 29 వరకు ఆధార్ అప్డేట్ క్యాంప్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామరాజు మాట్లాడుతూ నక్కపల్లి మండల పరిషత్ పరిధిలో 22 సచివాలయాల నందు ఆధార్ ప్రత్యేక క్యాంపులో నిర్వహించడం జరుగు తుందని ఈ క్యాంపులో గ్రామ సచివాలయాలు పాఠశాలలో కాలేజీలు నిర్వహి స్తున్నామని వాటిని ఆధార్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అత్యాయత్నం కేసులో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-అనకాపల్లి: పాత గొడవల నేపథ్యంలో ఒక వ్యక్తి మరొక వ్యక్తిపై కత్తితో దాడి చేసిన సంఘటనలో గాయాలపాలైన బాధితున్ని ఆసుపత్రికి, దాడికి పాల్పడిన వ్యక్తిని జైలుకు పంపించినట్లు ఎస్సై డి. ఈశ్వరరావు తెలిపారు. దీనికి సంబంధించి ఎస్సై అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నంలో నివాసం ఉంటున్న యల్లపు రమేష్ నాయుడు అనే బాధితుడు తన బంధువులతో కలిసి ఆదివారం (ఈనెల 17) అనకాపల్లిలో జరిగే రజస్వల కార్యక్రమానికి వచ్చాడు. ఆ రోజు రాత్రి 8 గంటల సమయములో గవరపాలెం గంగిరేయి చెట్టు, వద్ద ఇంటి మందడి గోడ విషయమై జరుగుతున్న పాత గొడవలను మనస్సులో పెట్టుకున్న బొడ్డేడ రాజా (శ్యాం కుమార్ రాజ అను వ్యక్తి అతని బంధువులు సదరు యల్లపు రమేష్ నాయుడు , అతని కుటుంబ సభ్యులతో గొడవ పెట్టుకుని చేతులతో కొట్టి తదుపరి రమేష్ నాయుడు ను బొడ్డేడ రాజా కత్తితో వెనక వీపుపై పొడిచి హత్యాప్రయత్నం చేసి గాయపరిచినట్లు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి నిందితుడు బొడ్డేడ రాజాను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.

త్వరలో టీచర్ల అపరిష్కృత సమస్యలు పరిష్కారం

పిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్

విశాలాంధ్ర -నక్కపల్లి: జిల్లాలో గత కొంత కాలంగా ఎదుర్కొంటున్న అనేక అపరిష్కృత సమస్యలను త్వరలోనే పరిష్కరించేలా రాష్ట్ర నాయ కత్వంతో మాట్లాడడం జరిగిందని ఉపాధ్యాయులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని జిల్లా పి.ఆర్.టి.యు.అధ్యక్షుడు డి.గోపీనాథ్ అన్నారు.సోమవారం సాయంత్రం వేంపాడు ప్రాథమిక పాఠశాల లో నక్కపల్లి మండలంలో ఉపాధ్యాయుల కు మండల శాఖ తరుపున లంచ్ బ్యాగు లను అందించే భాగంగా నక్కపల్లి మండలంలో సుమారు180 మంది కి లంచ్ బ్యాగు లను ఆయన చేతుల మీదుగా ప్రారంభించి అందించారు. అనంతరం ఆయన సంఘ ఉపాధ్యాయుల తో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పి.ఆర్.టి.యూ ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు తోడపు వెంకటరమణ, ప్రధానకార్యదర్శి ప్రగడ శివాజీ,గౌరవాధ్యక్షులు చోడిశెట్టి సత్యనారాయణ, కౌన్సిలర్లు డి.నాగాచారి, శ్రీధర్ మండల ఉపాధ్యక్షులు ప్రసాద్ రమణ, ఎస్ వి. ఎస్.ఆచార్యులు, లచ్చబాబు, రవి,రమేష్, వివిధ పాఠశాలల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

వాహనదారులు అన్ని రికార్డులతో ప్రయాణం చేయాలి

ఎస్సై పి రామారావు

విశాలాంధ్ర -గొలుగొండ: వాహన దారుడు ప్రయాణించేటప్పుడు అన్ని రికార్డులతో ప్రయాణించాలని ఎస్సై పి.రామారావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన గొలుగొండలో వాహన తనిఖీలు ముమ్మరంగా తమ సిబ్బందితో కలసి చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ వాహనదారులు ప్రయాణించేటప్పుడు మితిమీరిన వేగంతో వెళ్లకుండా ఎదురుగా వచ్చే వాహనాలను చూసుకొని వెళ్లాలన్నారు అలాంటప్పుడే ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా తమ గమ్యస్థానాలకు చేరుకుంటారని ఆయన సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు అలాగే వాహనాలు యొక్క అన్ని పత్రాలను వెంటబెట్టుకొని ప్రయాణించాలని ఆయన సూచించారు. వాహనాలకు ఎటువంటి రికార్డులు లేకపోయినా చట్టరీత్యా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ప్రజల చేరువలో పరిష్కార దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్: ప్రజల వద్దకే ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) మండలం, వార్డులలో ప్రజా పిర్యాదులు స్వీకరణ కు చర్యలు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ప్రజలకు పాలనను మరింత చేరువ చేసే ప్రయత్నంలో భాగంగా మండల మరియు పురపాలక స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వం అదేశించినట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ప్రజలకు మరింత సమర్థవంతంగా అమలు చేసే నిమిత్తం జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల మండల, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మండల కేంద్రాల లో గల తహశీల్దార్ మరియు ఎమ్.పి.డి.ఒ కార్యాలయంలో వద్ద ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించబడు తుందని, కావున అక్కడ కూడా ప్రజల సమస్యల పరిష్కారం కొరకు అర్జీలు చేసుకొనవచ్చునని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు తమ సమీప మండల కార్యాల యాలు, మునిసిపల్, కార్యాలయాలలో తమ ఫిర్యాదులను సమర్పించవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను వినియోగించుకోండి : తహశీల్దార్ లక్ష్మి

విశాలాంధ్ర -బుచ్చయ్యపేట: కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రతి సోమవారం బుచ్చెయ్యపేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పిర్యాదులు పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) నిర్వహించ బడుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ ఎమ్.లక్ష్మి, ఎంపీడీఓ విజయలక్ష్మి ప్రకటనలో తెలిపారు.సోమవారం కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వారు విలేకర్లతో మాట్లాడారు.మండలంలో అన్ని శాఖల అధికారులు సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రస్సాల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) లో కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలకు వరకు అందుబాటులో ఉండి ప్రజలు నుండి పిర్యాదులు స్వీకరిస్తారన్నారు.మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు తమ పిర్యాదులు అందజేసి తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని వారు తెలిపారు.

తుప్పలతో వాహనదారులు ఇబ్బందులు

విశాలాంధ్ర-యస్. రాయవరం: ధర్మవరం జాతీయ రహదారి నుండి మండల కేంద్రం ఎస్. రాయవరం కు వెళ్లే మార్గంలో తుప్పలు బాగా పెరగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు భవనాల శాఖ చెందిన రోడ్డు కు ఇరువైపులా తుప్పలు బాగా పెరగడంతో పగలు ఇబ్బంది పడుతున్న రాత్రి సమయంలో మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఈ తుప్పలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

మరణ ధ్రువీకరణ పత్రాలు నమోదు ప్రక్రియ వేగవంతం విశాలాంధ్ర వార్తకు స్పందన



విశాలాంధ్ర -బుచ్చయ్యపేట: రాజాం సచివాలయంలో జనన మరణం నమోదు కార్య క్రమంలో ఆలస్యం అనే శీర్షిక విశాలాంధ్ర పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి సోమవారం గ్రామంలో గత సంవత్సరం నుండి చనిపోయిన వారికి మరణం ధ్రువపత్రాలను వేగవంతం చేసి వారసులకు అందజేశారు ఈ సందర్భంగా తాను చేసిన విజ్ఞప్తి మన్నించి సమస్య నువ్వు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన విశాలాంధ్ర పత్రికకు సామాజిక కార్యకర్త ఆకుల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

మాడుగుల మెయిన్ రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు

విశాలాంధ్ర -మాడుగుల: మాడుగుల మెయిన్ రోడ్డు ఆక్రమించి చిరువ్యాపారులు వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. అయినా పంచాయతీ అధికారులు కన్నెత్తి చూడలేనేనే విమర్శలు వినిపిస్తున్నాయి. మాడుగులలో ప్రతీ సోమ, గురువారాల్లో సంత జరుగు తుంది. ఇక్కడ చిరువ్యాపారులు రోడ్లపై తమ విక్రయ వస్తువులను యధేచ్ఛగా రోడ్లపై పెట్టి విక్రయిస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య తీవ్రతరమౌతుందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

ఘనంగా మాజీ వైస్ ఎంపీపీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కశింకోట: మండల మాజీ వైస్ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేగి గోపికృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కూటమి నాయకులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి భీమర శెట్టి రామకృష్ణ (రాంకీ) పాల్గొని కేక్ కట్ చేయించి సాల్వతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోపికృష్ణ ఈ లాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, అన్నారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీకి వెన్నంటూ ఉండి ముందుకు నడిపించారని ఆయన కొనియాడారు. అలాగే ఇంకా మరెన్నో సేవలు పార్టీకి అందించాలని అన్నారు . కార్యక్రమంలో, కూటమి నాయకులు, కార్యకర్తలు ఆయన అభిమానులు తదితరులు, పాల్గొన్నారు.

దివ్యాంగులకు పెట్రోల్/డీజల్ సబ్సిడీ దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-అనకాపల్లి: ఏదేనీ సొంతముగా వ్యాపారము చేసుకోనుచూ లేదా గుర్తింపు పొందిన ప్రవేటు సంస్థల యందు పనిచేయుచూ సొంతంగా మోటరైజ్డ్ మూడుచక్రముల వాహనము కలిగియున్న దివ్యాంగులు పెట్రోల్ / డీజల్ సబ్సిడీ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సహాయ సంచాలకులు జి.వి.బి. జగదీష్ తెలిపారు. సబ్సిడీ పొందుటకు గాను దరఖాస్తు ఫారము తో పాటు సదరం సర్టిఫికేట్, రేషన్ కార్డు (బియ్యం కార్డు) , బ్యాంకు పాస్ పుస్తకము (మొదటి పేజి), అధారు కార్డు, వ్యాపారము లేదా ఏదేని సంస్థ నందు పనిచేయుచున్నట్లు ధృవీకరణ పత్రము, డ్రైవింగ్ లైసెన్సు, వాహన రిజిస్ట్రేషన్ పత్రము పత్రాలు జతచేయాలని తెలిపారు. అర్హత కలిగిన జిల్లా లోని దివ్యాంగులు(శారీరక వైకల్యము) నిర్దీత దరఖాస్తు ఫారము పూరించి సహాయ సంచాలకులు, విభిన్నప్రతిభావంతులు, హిజ్రాలు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంనకు ఈనెల 25. లోగా అందజేయాలని కోరారు. వివరాలకు సహాయ సంచాలకులు, విభిన్నప్రతిభావంతులు, హిజ్రాలు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఎన్.టి.ఆర్. ఆసుపత్రి ప్రాంగణము, అనకాపల్లి జిల్లా కార్యాలయమును ఫోన్ నెం. 8801105906 ద్వారా సంప్రదించాలని తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట: ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని శ్రీ చైతన్య ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఎం.వి.సురేష్, ఆర్.ఐ.గోపీనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మోటార్ సైకిల్ నడిపే వారు విధిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాణిక్యాలరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ చంద్రశేఖర పట్నాయక్, వైస్ ప్రిన్సిపల్ రమణ, డీన్ సురేష్, రమేష్, త్రిమూర్తులు, విజయ్, పీఈటీలు గణేష్, సువర్ణ రాజు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు యోగా పోటీలు

విశాలాంధ్ర-పాయకరావుపేట: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు యోగ, భగవద్గీత శ్లోకాలు, అన్నమయ్య సంకీర్తనలు, దేశభక్తి గీతాలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి. సీతారామూర్తి, వై. అచ్యుతరావు, ఇంచార్జ్ గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆవ, మాసాహెబ్ పేట కాలువ రైతులతో సమావేశం

విశాలాంధ్ర -పాయకరావుపేట: సాగునీటి సంఘాల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కూటమి పార్టీల నాయకులు రైతులతో సమావేశం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆవ కాలువ, మాసాహెబ్ పేట కాలువ పరిధిలోని ఆయకట్టు రైతులతో మాసాహెబ్ పేట గ్రామంలో సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వం నీటి సంఘాలను నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం నీటి సంఘాలు ఎన్నికలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, నాయకులు తోట నగేష్, కంకిపాటి వెంకటేశ్వరావు, బొంది కాశీ విశ్వనాథ్, చిక్కాల శ్రీను, గణపర్తి రాజుబాబు, కట్టా దొర, జగ్గన్న దొర, వేముల వెంకటేశ్వరరావు, గోపిరాజు, కీర్తి సీతారాం, ఆనందకుమార్, కంచి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

కొండకర్లలో ధర్మరక్షా దినోత్సవం

విశాలంధ్ర-అచ్యుతాపురం : సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలో కొండకర్లలో సోమవారం ధర్మరక్షా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ కన్వీనర్ బి వి రమణ మాట్లాడుతూ కొందరు మహానుభావులు ధర్మం కోసం తమ కుటుంబాన్ని భార్యా పిల్లలను , సుఖాలను త్యాగం చేసి ధర్మ పరిరక్షణ కోసం పాటుపడ్డారన్నారు. శ్రీ లక్ష్మణానంద సరస్వతి స్వామివారు 25 సంవత్సరాల వయసులో తన భార్య ఇద్దరు పిల్లలను వదులుకొని ఆధ్యాత్మిక సాధన కోసం హిమాలయాలలో తీవ్ర తపస్సు చేసి అనంతరం ఋషికేష్ చేరుకొని శాస్త్ర ద్యానం చేసి వేదాంత కేసరిగా పేరుగాంచారన్నారు . 1965 లో తిరిగి స్వస్థలానికి చేరుకున్న స్వామీజీ. గో సంరక్షణ ఉద్యమంలో భాగస్వాములు అయ్యారు అనంతరం ధర్మ పరిరక్షణ కోసం పాటుపడ్డారు . ధర్మం కోసం తన ప్రాణాల్ని బలి ఇచ్చిన మహానుభావులు శ్రీ లక్ష్మణానంద సరస్వతి స్వామీజీని మనం స్మరించు కోవాలన్నారు . అదే విధంగా ధర్మాన్ని రక్షించడం కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో సమరసత సేవ ఫౌండేషన్ సబ్ డివిజన్ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు , మండల కన్వీనర్ గుడివాడ రమణ, సహ కన్వీనర్ ఆడారి త్రినాథ్ ,కట్టుమూరి శ్రీనువాసరావు, శరగడం పరశురామ్ ,భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు అదుపునకు ప్రజలు పోలీస్ సిబ్బందికి సహకరించాలి : పట్టణ సీఐ సతీష్ కుమార్

విశాలాంధ్ర-బొబ్బిలి : మండలం కారాడ గ్రామంలో సోమవారం రాత్రి పట్టణ సీఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో గంజాయి మత్తు పదార్థాలు, అక్రమ మద్యం అమ్మకాలు రహిత గ్రామం గా పోలీస్ శాఖ సిబ్బంది కి సహకారం అందించాలని పట్టణ సీఐ కె సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.దీనిలో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ క్రైమ్, మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులు నివారణ కు సంబంధించి వాటి చట్టాలు శిక్షలు పై అవగాహన కల్పించారు.. అలాగే గంజాయి వాడకాన్ని నిరోధించే కార్యక్రమంలో భాగంగా సంకల్పం అనే దాని కోసం చర్చించారు.. బెల్ట్ షాపులు గ్రామాల్లో కొనసాగించకూడదు అని హెచ్చరించడంతోపాటు, ఇతర సమస్యలపై గ్రామ ప్రజలతో చర్చించారు.

మహతి పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం గురజాడ కేంద్ర గ్రంథాలయంలో కొంకేపూడి అనురాధ రచించిన మహతి హిందీ కవితా సంపుటి పుస్తకాన్ని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్. డీవీజీ శంకరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యం చేసేవి పుస్తకాలని అన్నారు. పుస్తకాన్ని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శుభ సమీక్ష చేసారు. అనంతరం సామాజిక కార్యకర్త, జాతీయ యువజన అవార్డు గ్రహీత రెడ్డి రమణ స్మారక పురస్కారాన్ని పెదపెంకి గ్రామానికి చెందిన నేతాజీ గ్రంథాలయం వ్యవస్థాపకులు ఈర్ల సంజీవనాయుడు కు అందజేశారు. కార్యక్రమానికి గ్రంథాలయ సంఘం ఉపాధ్యక్షులు కె. దయానంద్ ఆహ్వానం పలుకగా, సభాధ్యక్షులుగా నాలుగేస్సు లరాజు, నిర్వహకులుగా రత్నాల బాలకృష్ణ వ్యవహరించారు. అబ్దుల్ రవూఫ్ వందన సమర్పణ చేసారు. పుస్తక అనువాదకులు పోరంకి నాగరాజు, శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

జోలా తోరణం ప్రమాద బాధితులకు పరామర్శ

విశాలాంధ్ర-అనకాపల్లి: పట్టణంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా చినరాజుపేట శ్రీ చౌడేశ్వర సాంబమూర్తి దేవాలయం ఈనెల 16 జ్వాలా తోరణం మంటలు ఒక్కసారిగా ఎగిసిపడి జ్వాలా తోరణం కిందకి పడిపోవడంతో కొంతమంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మరికొంతమంది గాయపడిన క్షతగాత్రులు జిల్లా ఎ.న్టీ.ఆర్ వైద్యాలయంలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ సోమవారం జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయంలో గాయపడిన కుటుంబ సభ్యులను కలిసి క్షతగాత్రులను పరామర్శించారు.ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ. వైద్యులను గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. క్షతగాత్రులకు ఆసుపత్రి పరిధిలో అందుబాటులో లేని మెడిసిన్ ను సమాకురుస్తానని వైద్యులకు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు,జిల్లా కార్యదర్శి జాజుల రమేష్,మాజీ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ,80 వ వార్డు ఇంచార్జ్ కె . ఎం నాయుడు, కసింకోట మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, కశింకోట ఎంపీపీ కలగా గున్నయ్య నాయుడు,దాడి నారాయణరావు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు,బెల్లం మార్కెట్ కలగార్ల సంఘం సెక్రటరీ పెంటకోట శ్రీను,శ్రీ నూకంబికా దేవస్థానం మాజీ డైరెక్టర్ బుద్ధ నరసింహారాజు, కసింకోట వైస్ ఎంపీపీ పెంటకోట శ్రీను,యువ నాయకులు మలసాల కుమార్ రాజా,గైపూరి రాజు,గాడి మాధురి నాయుడు,ఏడువాకుల నారాయణరావు,వెలుగుల కృష్ణ చైతన్య,దానీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి : సిటూ

విశాలాంధ్ర-అనకాపల్లి: ఆశా వర్కర్ల తో గత ప్రభుత్వం తో జరిగిన చర్చల జి ఓ లను విడుదల చేయాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం భారీ ధర్నా నిర్వహించారు.ఆశా లకు గ్రాడ్యూటీ అమలు చేయాలని,రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని,పనిభారం తగ్గించాలని,పాడైన సెల్ ఫోన్ల స్థానం లో కొత్త 5 జి సెల్ ఫోన్లు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు,తొలగొంపులు ఆపాలని,వేతనం తో కూడిన మెటర్నిటీ లీవులు,మెడికల్ లీవు లు,నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనం పెంచాలని. ఎ ఎన్ ఎం నియకమలలో ఆశలకు వేయిటీజీ మార్కులు ఇవ్వాలని.డిమాండ్ లతో పాటు జిల్లాలో ఆశా కార్యకర్తలు స్థానికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,సబ్ సెంటర్, జిల్లా ఆసుపత్రి ఏరియా ఆసుపత్రిలో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఆశా వర్కర్లని తమకు సంబంధం లేని డ్యూటీలు వేస్తున్నారు. అనేక సబ్ సెంటర్లలో రోజుకొక ఆశా వర్కర్ ని ఉదయం నుంచి సాయంత్రం వరకు సబ్ సెంటర్లో, సచివాలయాల్లో ఉంచుతున్నారు. జిల్లా ఆసుపత్రికి వచ్చే ఆశాలు గర్భిణీ స్త్రీ డెలివరీ అయ్యే వరకు వారితో ఉండాల్సి వస్తుంది. ఆ సమయంలో ఆశా వర్కర్ సేద తీరడానికి విశ్రాంతి గది లేక ఇబ్బందులు పడుతున్నారు. కావున జిల్లా ఆసుపత్రిలో ఏరియా ఆసు పత్రిలో ఆశా వర్కర్లకి విశ్రాంతి గది ఏర్పాటు చేయాలి. ఆశా వర్కర్లు సంబంధం లేని పనులను ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి లు అప్ప చెబుతున్నారు, చేయకపోతే జీతాలు బిల్లులు పెట్టమని వేధింపులకు గురి చేస్తున్నారు.ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారానికి అన్ని జిల్లాల్లో యూనియన్ ప్రతినిధులకు ,వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఉమ్మడి సమావేశం వేసి చర్చించారు. జిల్లాలో ఉమ్మడి సమావేశం నేటి వరకు ఏర్పాటు చేయలేదు. సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. సబ్ సెంటర్ సచివాలయాల్లో ఆశా వర్కర్లకు డ్యూటీలు వేయరాదు. ఆశా వర్కర్ కి సంబంధంలేని పనులను అప్పజెప్పరాదు. జిల్లా ఆసుపత్రి ఏరియా ఆసుపత్రులలో ఆశా వర్కర్లకు విశ్రాంతి గదిని ఏర్పాటు చేయాలి. సంబంధం లేని రికార్డులు ఆశా వర్కర్లతో చేయించరాదు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు . ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ పార్వతీ, కె శాంతి, రాష్ట్ర కార్యదర్శి వి.సత్యవతి,జిల్లా కార్యదర్శి కె.వరలక్ష్మి,బి. రామలక్ష్మి, అరుణా, కె.లక్ష్మి,చిట్టెమ్మ, కనకమహాలక్ష్మి,సీఐటీయూ జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు తదితరులు ఆధ్వర్యంలో జరిగింది.

ఘనంగా ముగిసిన గ్రంథాలయ ఉత్సవాలు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని గవర్ల అనకాపల్లి గ్రామంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం గ్రంథాలయ బాలల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి గ్రంథాలయం వద్ద ఘనంగా ముగిస్తాయి.కార్యక్రమంలో భాగంగా ముందుగా నెహ్రూ,సుందరయ్య చిత్రపటాలకు పూలమాలవేసి అతిధులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులను అలరించే సాంస్కృతి కార్యక్రమాలు,ప్రముఖ మెజీషియన్ రవిశంకర్ మ్యాజిక్ షో,ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ రాజబాబుతో మిమిక్రీ షో పలు మైండ్ గేమ్ లు వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గనిశెట్టి సత్యనారాయణ,వీ.వీ శ్రీనివాసరావులు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచే విధంగా ఈ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని,నేడు విద్యార్థుల్లో క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలకు తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. నవ సమాజంలో జరుగుతున్న పరిణామాలు ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా గ్రంథాలయాలకు వెళ్లి చదివే అలవాటు చేయాలని తల్లి దండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో డ్రాయింగ్,వ్యాస రచన తదితర పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు ఆళ్ల మహేశ్వరరావు,కాండ్రేగుల రాము, కొయిలాడా వెంకట్,దొడ్డి కోటేశ్వరరావు,దాడి శ్రీనివాసరావు,రాపేటి పరమేశ్వరావు, వి.భాగేశ్వరావు,ప్రసాద్,ఆళ్ల సూరిబాబు పాల్గొన్నారు.

ఘనంగా నాగులపల్లిలో శ్రీ సాంబమూర్తి శూలాల మహోత్సవం

శ్రీసాంబమూర్తిని దర్శించుకున్న మాజీ ఎంపీ పప్పల,టీడీపి ఇంచార్జ్ ప్రగడ

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో నాగులాపల్లి గ్రామంలో శ్రీసాంబమూర్తి శూలాల మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని పార్వతి పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ,మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పప్పల చలపతిరావు,రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్,యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు హాజరై సాంబశివుని దర్శించుకున్నారు.వీరికి ఆలయ కమిటీ శాలువలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, దాడి మునిలినాయుడు,మొల్లేటి సత్యనారాయణ,మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఆడారి జనార్ధన్ రావు,వెలగ మురళి,బిజెపి నాయకులు మళ్ల కాళేశ్వరరావు,నాగులపల్లి గ్రామ ఉపసర్పంచ్ గోసాల గోవిందు,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు పోలమరశెట్టి నాగు,మళ్ల అప్పలనాయుడు,స్కూల్ కమిటీ చైర్మన్ పోలమరిశెట్టి నూకాలయ్య కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

ఆదివాసి సమస్యలను పరిష్కరించండి

ఆదివాసి సంఘం గౌరవ సలహాదారు పిఎస్ అజయ్ కుమార్

విశాలాంధ్ర-గొలుగొండ : మండలంలో ఆదివాసులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతి పత్రాలు ఆదివాసి సంఘం గౌరవ సలహాదారు పిఎస్ అజయ్ కుమార్ అధికారులకు అందించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ స్థానిక విలాకర్లతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న గొలుగొండ మండలంలో పెద్ద ఎత్తున ఆదివాసీలు నివసిస్తున్నారని అనకాపల్లి జిల్లాలోని గొలుగొండ మండలంలో అధికంగా ఆదివాసీలు ఉన్నారని గుర్తు చేశారు ఆదివాసీలు అధికంగా ఉన్న మండలాల ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదికలో మండల అధికారులతో పాటు సందర్భాన్ని బట్టి జిల్లా అధికారులు కూడా పాల్గొనాలని ఆయన కోరారు మండలంలోని పాత మల్లంపేట గ్రామంలో 30 ఎకరాల భూమిలో సాగులో ఉన్న ఆదివాసీల సాగు అనుభవం పై గతంలో ఎంజాయ్మెంట్ సర్వే జరిపారని మరొక 30 ఎకరాల్లో ఎంజాయ్మెంట్ సర్వే జరుపవలసి ఉందని ఆయన అన్నారు సాగులో ఉన్న ఆదివాసీల వివరాలను సాగుబడి రికార్డులు నమోదు చేయాలని అజయ్ కుమార్ ప్రభుత్వాన్ని సందర్భంగా కోరారు.

పోక్సో కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు, జరిమానా

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం జిల్లా బూర్జవలన పోలీసు స్టేషనులో 2021 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం పాచలవలస గ్రామానికి చెందిన సైలాడ లక్ష్మణరావు (33సం.లు)కు విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి మూడు సంవత్సరాలు ఖైదు, రూ.2000/- లు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం పాచలవలస గ్రామానికి చెందిన సైలాడ లక్ష్మణరావు అనే వ్యక్తి ఒక మైనరు బాలిక ఇంటర్ చదువుతున్న సమయంలో వెంటపడి వేధింపులకు పాల్పడుతూ, కిడ్నాప్ చేసి తీసుకొనిపోయి అత్యాచారం చేసాడని బూర్జవలస పోలీసు స్టేషనులో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి బూర్జువలస ఎస్ఐ కె.రాజేష్ కేసు నమోదు చేసారు. ఈ కేసును అప్పటి బొబ్బిలి సబ్ డివిజన్ డిఎస్పీ బి.మోహనరావు దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారు. ఈ కేసులో సకాలంలో సాక్షులను, సాక్ష్యాధారాలను న్యాయ స్థానంలో ప్రవేశపెట్టగా, ప్రాసిక్యూషను త్వరితగతిన పూర్తి చేసి నిందితుడికి శిక్షపడే విధంగా చర్యలు చేపట్టామన్నారు. నిందితుడు సైలాడ లక్ష్మణరావుపై నేరారోపణలు రుజువు కావడంతో స్పెషల్ జడ్జి ఫర్ పోక్సోకోర్టు కె.నాగమణి నిందితుడు సైలాడ లక్ష్మణరావుకు మూడు సంవత్సరాల కారాగారం, రూ.2000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారన్నారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున మాజీ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మావూరి శంకరరావు వాదనలు వినిపించగా, బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో కోర్టు హెడ్ కానిస్టేబులు విశ్వనాథం, సిఎంఎస్ హెచ్సి రామకృష్ణ సాక్షులను కోర్టులో హాజరుపర్చారన్నారు. పోక్సో కేసులో త్వరితగతిన నిందితుడికి శిక్ష పడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

రెసిడెన్షియల్ కళాశాలలో ఇంగ్లీష్ టీచర్ పోస్టుకు సంప్రదించండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్: శృంగవరపుకోట మండలంలోని తాటిపూడి వద్ద గల ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ బోధించుటకు పోస్ట్ ఖాళీగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డి.వి.వి.ఎస్.ఆర్. లక్ష్మి సోమవారం తెలియజేశారు. కళాశాలలో ఇంగ్లీష్ బోధించుటకు పీజీ సెకండ్ క్లాస్ చదివిన మహిళలు మాత్రమే అర్హులని వీరికి 18 వేల రూపాయలు నెల జీతం గా ఇవ్వబడుతుందని అర్హత కలిగిన మహిళలు తాటిపూడి వద్ద గల ఆంధ్ర ప్రదేశ్ రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో బయోడేటా తేదీ 20.11.24 నుంచి 22.11.24 లోపు కళాశాలకు వచ్చి సంప్రదించాలని తెలిపారు.

భూములపై సరైన సమాచారాన్ని ఇవ్వని తహసిల్దార్లపై కలెక్టర్ ఆగ్రహం

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో ఫ్రీ హెరాల్డ్ భూములపై ప్రభుత్వం కోరిన సమాచారాన్ని అందించడంలో సరిగా వ్యవహరించని తహసిల్దార్లపై జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే అంశంపై పొంతన లేకుండా వివిధ రకాల గణాంకాలతో కూడిన నివేదికలు ఇవ్వడము పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తాసిల్దార్లతో జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్లు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. ఫ్రీ హెరాల్డ్ భూములపై వాస్తవ సమాచారాన్ని అందించని మండల స్థాయి రెవెన్యూ అధికారులపై క్రమశిక్షణ చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.

పలు శివాలయాల్లో భక్తులు పూజలు

విశాలాంధ్ర-యస్.రాయవరం: కార్తిక సోమవారం కావడంతో పలు శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో ఎస్ రాయవరం, గెడ్డపాలెం, పెనుగొల్లు, సర్వసిద్ధి తదితర గ్రామాల్లో శివాలయాలకు భక్తులు తెల్లవారుజామున నుండి వచ్చి శివుడుని దర్శించుకొని అభిషేకాల్లో పాల్గొన్నారు.

1800 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన చోడవరం ఎక్సైజ్ శాఖ సిబ్బంది

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: బుచ్చయ్యపేట మండలం గంటి కొర్లం గ్రామ కొండ ప్రాంతాలలో దక్షిణ దిశగా మరియు తూర్పు దిశగా ఉన్న నాటు సారా బట్టి వంటకాలు జరుగుతున్నాయని వచ్చిన సమాచారం మేరకు చోడవరం ఎక్సైజ్ శాఖ సిబ్బంది నాటు సారా వండుతున్న బట్టీలపై దాడి చేసి 1800 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం పూర్తిగా కాల్చి వేసి ధ్వంసం చేసినట్లు సీఐ పాపునాయుడు, ఎస్సై శేఖర్, హెచ్‌సీ అప్పారావు లు తెలిపారు.

ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి

విశాలాంధ్ర-మాకవరపాలెం: అన్ రాక్ రిఫైనరీకి నిర్మాణ నిమిత్తం 2400 ఎకరాలు ఏపీఐసీసీ సేకరించగా కొంత భూమిని ప్రభుత్వం అప్పగిం చిందన్నారు అయితే మిగిలిన భూమి కూడా కంపెనీ ఆదీనంలో ఉన్నదని ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని మండల టీడీపీ నాయకులు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు సోమవారం మాకవరపాలెం రెవెన్యూ కార్యాలయంలో రీ సర్వే డీటీ కృష్ణమూర్తి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ రైతులకు నష్టపరిహారం చెల్లించి తీసుకున్న భూములతో పాటు ఏపీఐఐసీ పరిధిలో ఉన్న భూములు కూడా అన్ రాక్ ఆదీనంలో ఉన్నాయని, వీటిపై విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమబోయినపాలెం సర్పంచ్ రుత్తల నంద కిశోర్ జి వెంకటాపురం మాజీ సర్పంచ్ యర్రంశెట్టి రమణ టీడీపీ సీనియర్ నాయకుడు జోగిపాత్రుడు,టీడీపీ యూత్ సెక్రటరీ శంకరగిరి, పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాచరచన,క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-మునగపాక: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా సోమవారం మునగపాక శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన,క్విజ్ పోటీలను నిర్వహించారు.గ్రంథాలయ అధికారి రమణ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రియదర్శిని,ప్రగతి, ప్రణతి పాఠశాల విద్యార్థులకు వ్యాచరచన,డిబేట్,క్విజ్ పోటీలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సాంబమూర్తి, వీరభద్రస్వామి వారిని దర్శించుకున్న సాయికృష్ణ

విశాలాంధ్ర-మునగపాక : శ్రీ సాంబమూర్తి శూలముల మహోత్సవం సందర్భంగా దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు సోమవారం యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం నాగులపల్లిలో సాంబమూర్తి స్వామి వారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ దర్శించుకున్నారు.అలాగే మూడో సోమవారం సందర్భంగా టి.సిరసపల్లి వీరభద్ర స్వామి వారిని సాయికృష్ణ దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్,దొరమ్మ నాయుడు, మహేష్, మోహన్, గణేష్,పెంటకోట శ్రీరామ్ మూర్తి,వేగి దేవత నాయుడు పాల్గొన్నారు.

8న విశాఖలో జరుగు మాలల గర్జనకు తరలి రావాలి

విశాలాంధ్ర-నాతవరం : డిసెంబర్ 8వ తేదీన విశాఖపట్నంలో జరుగు మాలల గర్జనకు తరలి రావాలని మాలల గర్జన నర్సపట్నం డివిజన్ ఆర్గనైజర్ చిట్ల చలపతిరావు కోరారు. సోమవారం ఆయన నాతవరంలో విలేకర్లతో మాట్లాడారు. ఏబిసిడి వర్గీకరణ వద్దు దళితుల ఐక్యత ముద్దు అని మాలలు వేరు మాదిగల వేరు కాదన్నారు. దళితులంతా ఒకటేనని మందకృష్ణ మాదిగ నాయకులు కలిసి విభజించి పాలించాలని చూస్తున్నారని, అందుకు మాలలంతా ఏకాం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల దళిత సంఘాల కన్వీనర్ అప్పారావు, దళిత ప్రగతి ఐక్య సంఘం మండల అ్యక్షులు సామర్ల రామారావు, సంఘ ఉ పాద్యక్షులు ఊబ మహాలక్ష్మీ, చేబ్రోలు సాల్మన్ రాజు, టైలర్ చిన్న, మాజీ సర్పంచ్ కొంద్రు అప్పారావు, దొంగ మాణిక్యం, ఎస్సీ సెల్ మండల సెక్రటరీ చెక్క జోగురాజ్, సామర్ల రామారావు, కొంద్రు సునీల్ చేపల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సహకార రంగాన్ని బలోపేతం చేయడం ద్వారానే వికసిత్ భారత్ నిర్మాణం

డివిజన్ సహకార శాఖ అధికారి రామమూర్తి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సహకార రంగాలను,సొసైటీలను బలోపేతం చేయడం ద్వారానే వికసిత్ భారత్ నిర్మాణం జరుగుతుందని అందుకోసం సహకార సొసైటీలు బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని డివిజనల్ సహకార అధికారి డి.రామమూర్తి అన్నారు. నగరంలో విద్యుత్ ఉద్యోగుల శ్రీ వెంకటేశ్వర ఎపి ఈపీడిసిఎల్ ఉద్యోగుల కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ భవనంలో సోమవారం సహకార వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డివిజనల్ సహకార అధికారి డి.రామమూర్తి మాట్లాడుతూ విద్యుత్‌శాఖ ఉద్యోగులు సొసైటీ పనితీరును, ఉద్యోగులకు సొసైటీ అందిస్తున్న సేవలను ఆయనకొనియాడారు. సహకారం అనేది ఉంటెనే ఆర్థిక సమస్యలు పరిష్కారం కావడంతో పాటు,మనలో సహకార భావం పెరుగుతుందన్నారు. సహకార సొసైటీలు బలోపేతం కావడం ద్వారా రుణాలు కోసం బ్యాంక్ లు చుట్టూ వెళ్ళాల్సిన అవసరం ఉండదన్నారు. విద్యుత్ ఉద్యోగులు సొసైటీ ఉద్యోగికి 15 లక్షలు వరకు ఋణం అందించే విధంగా ఉండటం అభినందనీయమన్నారు. సొసైటీ అధ్యక్షులు రామినాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏదైతే వికసిత్ భారత్ నిర్మాణం లక్ష్యంగా కృషి చేస్తుందో ఆ దిశగా మా సొసైటీ సేవలను అందించడం జరుగుతుందన్నారు. అనంతరం పూర్వపు అధ్యక్షులు డి అర్ ఎస్ ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్ , 1104 యూనియన్ రీజనల్ కార్యదర్శి ఎస్.లక్ష్మణరావు లు మాట్లాడుతూ సొసైటీ ఏర్పాటు అయినప్పటి నుంచి ఉద్యోగులకు అందిస్తున్న సేవలను వివరిస్తూ సొసైటీ ద్వారా మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యదర్శి కూర్మరావు అధ్యక్షతన జరిగిన సభలో సొసైటీ ఉద్యోగులు పాల్గొన్నారు. ముందుగా సొసైటీ సభ్యులుగా వికసిత్ భారత్ నిర్మాణం పై ప్రమాణం చేశారు.